క్లుప్తంగా

కొత్త ఓటర్లను నమోదు చేయండి..


మాట్లాడుతున్న కల్లూరు ఆర్డీఓ రాజేందర్‌గౌడ్

సత్తుపల్లిరూరల్: అర్హత కలిగిన యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ సూచించారు. సత్తుపల్లి తహసీల్‌లో అధికారులతో బుధవారం ఆయన సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో 1,200 మంది ఓటర్లు దాటితే కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న నాయకులు

చింతకాని: మండలంలోని నాగులవంచలో 16 మందికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మండలంలోని 23 గ్రామాల్లో 91 మందికి రూ.34.62 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. నాయకులు కంభం వీరభద్రం, బస్వయ్య, వెచ్చా మంగపతిరావు, చిన్నఅప్పారావు, గురిజాల జయకుమార్, నెల్లూరు రమేశ్ పాల్గొన్నారు.

పాలాభిషేకం

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.100కోట్లు మంజూరు చేయడంపై నాయకులు భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పంబి సాంబశివరావు, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, పుల్లారెడ్డి, అనుమోలు కృష్ణారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో తనిఖీ

సత్తుపల్లిటౌన్: ఎస్టీ బాలుర హాస్టల్‌ను తహసీల్దార్ సత్యనారాయణ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సదుపాయాలపై ఆరా తీశారు. ఆర్‌ఐ జానీమియా, సంక్షేమ అధికారి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో, పలు తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ కె.సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 15 సీట్లు, బైపీసీలో 2 సీట్లు, 7వ, 9 తరగతిల్లో 4 సీట్లు ఖాళీగా ఉన్నాయని, పూర్తి వివరాలకు 77318 45147 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అందంగా తీర్చిదిద్దండి..


కమిషనర్‌కు సూచనలు చేస్తున్న మంత్రి

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేస్తూనే అందంగా తీర్చిదిద్దాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దమ్మపేట మండలం గండుగులపల్లిలో మంత్రిని మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ బుధవారం కలవగా అభివృద్ధి పనులపై సూచనలు చేశారు.

ఆర్థిక సాయం

ముదిగొండ: మండలంలోని బాణాపురానికి చెందిన ఫొటోగ్రాఫర్ మరికంటి నాగేశ్వరరావు (35) బుధవారం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

నేడు విద్యుత్ కోత

ముదిగొండ: ముదిగొండ సబ్‌స్టేషన్ పరిధిలో త్రీ ఫేస్ విద్యుత్ ఫీడర్‌లో గురువారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

ఏన్కూరు: వాతావరణ శాఖ జారీ చేసిన ఎల్లో అలర్ట్ ప్రకారం ఈనెల 25, 26వ తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎస్‌ఐ రఫీ బుధవారం తెలిపారు. ఈమేరకు రైతులు, అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మూతబడినాయి


విద్యార్థులు లేకపోవడంతో మూసేసిన అష్టగుర్తి జెడ్పీహెచ్‌ఎస్

- అష్టగుర్తి, గౌండ్లపాలెం స్కూళ్లకు ఆదరణ కరువు
- విద్యార్థులు చేరినా ఆ తర్వాత ప్రైవేట్‌కు..
- ఫలితం లేక బడికి తాళం.. డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులు


మూతపడిన గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాల

వైరారూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య అందించడంతో పాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కుదరడం లేదు. ఎంత నచ్చజెప్పినా, ఎన్ని రోజులు ప్రచారం చేసినా రూ.లక్షలు వెచ్చించి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించడానికే సిద్ధమవుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. వైరా మండలం అష్టగుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రాకపోవడంతో ఏడాదిన్నర కిందట మూసివేశారు. 1980–81లో ఇక్కడి ప్రాథ కోన్నత పాఠశాలను జెడ్పీహెచ్‌ఎస్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ఆ తర్వాత నుంచి నాలుగేళ్ల కిందటి వరకు వేలాది మంది విద్యార్థులతో కళకళలాడింది. కానీ, ఏడాదిన్నర కిందట తొమ్మిది మందే మిగలడంతో ఏడుగురిని మూడు కిలో మీటర్ల దూరాన గొల్లపూడి జెడ్పీహెచ్‌ఎస్‌కు, మరో ఇద్దరిని ఇంగ్లిష్ మీడియం కోసం రెబ్బవరం హైస్కూల్‌కు పంపించి పాఠశాలకు తాళం వేశారు. ఇక మండలంలోని గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాలకు సుమారు 30 ఏళ్ల చరిత్ర ఉన్నా విద్యార్థుల హాజరు లేక నాలుగేళ్ల కిందట మూసివేశారు.

పాఠశాలలు తెరిచినా ఫలితం లేక..

ఈసారి ప్రభుత్వం మూసేసిన అన్ని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఆదేశించింది. దీంతో గతంలో అష్టగుర్తి స్కూల్‌లో పనిచేసిన హెచ్‌ఎం, హిందీ, ఇంగ్లిష్ ఉపాధ్యాయులను తిరిగి కేటాయించారు. అలాగే, గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాలకు గన్నవరం నుంచి ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పంపించారు. ఉపాధ్యాయులు బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అందే ఉచిత విద్య, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాల పంపిణీపై అవగాహన కల్పించారు. గౌండ్లపాలెం పాఠశాలలో 1వ తరగతిలో ఆరుగురు, రెండో తరగతికి ఒకరు కలిపి ఏడుగురు మంది విద్యార్థులు చేరారు. కానీ, తల్లిదండ్రులు మళ్లీ కొద్దిరోజులకే ప్రైవేట్ పాఠశాలలకు పంపడంతో పాఠశాల మూసివేయాల్సి వచ్చింది. ఇక అష్టగుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో 6వ తరగతి విద్యనభ్యసించేందుకు నలుగురు చేరినా ఇద్దరికి గురుకులంలో సీట్లు రావడం, మరో ఇద్దరు ఇంగ్లిష్ మీడియం కోసం రెబ్బవరం వెళ్లడంతో హైస్కూల్ కూడా మూసి వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు..

అష్టగుర్తి జెడ్పీహెచ్‌ఎస్‌కు హెచ్‌ఎంతో పాటు ఇంగ్లిష్, హిందీ ఉపాధ్యాయులను కేటాయించినా విద్యార్థులు లేక హెచ్‌ఎంను తుమ్మపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు, ఉపాధ్యాయులను ఖమ్మం, వైరా మండలం ఖానాపురం పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపించారు. అలాగే గౌండ్లపాలెం పీఎస్ నుంచి ఉపాధ్యాయుడిని పూర్వస్థానమైన గన్నవరం ప్రాథమిక పాఠశాలకు కేటాయించారు. అయితే, పాఠశాలలను తెరిచి సర్కారు బడుల్లో కల్పిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించినా ఫలితం లేకుండా పోయింది. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి చదువు అందుతుందనే భావనతో వారు అటు వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలను మూసివేయాల్సి వచ్చింది.

విద్యార్థులు వస్తే పునఃప్రారంభిస్తాం..



విద్యార్థులు లేకపోవడంతోనే అష్టగుర్తి జెడ్పీహెచ్‌ఎస్, గౌండ్లపాలెం పీఎస్‌లను మూసివేశాం. పాఠశాలల్లో అందే సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో కొందరిని చేర్పించారు. తర్వాత ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడంతో పాఠశాలలు మూతబడ్డాయి. విద్యార్థులు మళ్లీ వస్తే తెరుస్తాం.

–కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎంఈఓ, వైరా

ఎరువుల దుకాణాల్లో తనిఖీ


మధిర: ఎరువుల స్టాక్ పరిశీలిస్తున్న ఏడీఏ


ఏన్కూరు: స్టాక్ బోర్డును పరిశీలిస్తున్న ఏడీఏ

మధిర: మధిర, రాయపట్నం గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను బుధవారం ఏడీఏ విజయచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు 250 టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని కోరారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్‌లను పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని టపాసుల దుకాణాలను, కోళ్ల ఫారాలను తనిఖీ చేశారు. కోళ్ల దాణాలో ఎట్టి పరిస్థితుల్లో యూరియా వాడకూడదని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్, ఏఈఓలు నిఖిత, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరులో..

ఏన్కూరు: మండలంలో యూరియా కొరత లేదని వైరా ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని తిమ్మారావుపేట, ఏన్కూరు, నూకలంపాడు గ్రామాల్లో ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. దుకాణాల ఎదుట ఉంచిన స్టాక్‌బోర్డు, రిజిస్టర్లు, గోడౌన్‌లో ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ నర్సింహారావు, ఏఈఓలు లహరి, నవ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం


బోనకల్: ఆరోగ్య ఉప కేంద్రంలోకి చేరిన వరద


వైరారూరల్: పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల ఆరోగ్య ఉప కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదనీరు చేరింది. ఆరోగ్య ఉపకేంద్రం లోతట్టు ప్రాంతంలో ఉండడం, నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉంది. దీంతో వ్యాక్సినేషన్‌కు వచ్చే గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వైరా మండలంలో..

వైరారూరల్: మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, వంకలు జలకళ సంతరించుకున్నాయి. రైతులు ఖరీఫ్ పంట సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లోని పత్తి చేన్లలో వర్షపు నీరు నిలిచింది. వైరా రిజర్వాయర్ అలుగు పారడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తల్లాడలో..

తల్లాడ: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పత్తి చేన్లలో వర్షం నీరు నిలిచింది. మండలంలోని అన్నారుగూడెం, మల్లవరం, తల్లాడ, రెడ్డిగూడెం, పినపాక, మిట్టపల్లి, బిల్లుపాడు గ్రామాల్లో సాగు చేసిన పత్తి పైరులో వర్షం నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇంటింటికీ వెళ్లి చెక్కుల పంపిణీ


పెనుబల్లి: చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి: లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి బుధవారం అందజేశారు. మండలంలోని లంకపల్లి, మండాలపాడు, రామచందర్‌రావుబంజర్, వీయం బంజర్, పెనుబల్లి, టేకులపల్లి, బయ్యన్నగూడెం గ్రామాలతో పాటు మండలవ్యాప్తంగా తిరుగుతూ 14 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులు, 41 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. బాగం నీరజాచౌదరి, రాజబోయిన కోటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, గూడూరు మాధవరెడ్డి, దొంతు మాధవరావు, ఈడా కమలాకర్‌రావు, అలుగోజు చిన్నస్వామి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం ఉపయోగకరం..

సత్తుపల్లిటౌన్: మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా మారిందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. రెండుకోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసిన సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో బుధవారం మహాలక్ష్మి సంబురాలు నిర్వహించారు. తొలుత కాకర్లపల్లి పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమాలలో దోమ ఆనంద్‌బాబు, మట్టా దయానంద్, డీఎం రాజ్యలక్ష్మి, విజయశ్రీ, సాహితి, చల్లగుండ్ల కృష్ణయ్య, గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి కమల్‌పాషా, తోట సుజలరాణి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వేంసూరు: మండలంలోని లింగపాలెంలో రూ.8 లక్షల సింగరేణి నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి పీఓ ప్రహ్లాద్, వెల్ది జగన్‌మోహన్‌రావు, కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యానారాయణరెడ్డి, ఎండీ ఫైజుద్దీన్, బి.వెంకటేశ్వరరావు, రావి సత్యనారాయణ, గన్నేని సురేశ్, కె.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ అనూష

ఎర్రుపాలెం: మండలంలోని రాజుపాలెం గ్రామంలో బుధవారం విద్యుత్ శాఖాధికారులు పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర విద్యుత్ ఏడీఈ అనురాధ, స్థానిక విద్యుత్ ఏఈ జి.అనూష రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని, నాణ్యత గల విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు పొందిన రైతులు మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య, ఏఎల్‌ఎం అఖిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పత్తి సాగుపై అవగాహన

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం, జమలాపురం, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం తదితర గ్రామాల్లో బుధవారం పత్తి సాగుపై రైతులకు ఏఓ సాయిశివ అవగాహన కల్పించారు. అధిక వర్షాల కారణంగా పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ బందం రజిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల నివాళి

చింతకాని: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన అవులూరి వెంకటరెడ్డి చిత్రపటానికి సీపీఐ నేతలు దండి సురేశ్, జమ్ముల జితేందర్‌రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, పావులూరి మల్లికార్జున్‌రావు, సింగారపు సత్యనారాయణ, దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, పదిమెల వెంకటనర్సయ్య, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, తాళ్లూరి యాదగిరి, కొత్తపల్లి రమేష్, జానకీరాములు, షేక్ దస్తగిరి, గునుగుంట్ల వెంకన్న, మట్టా రవి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాతో మేలు


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ బాలాజీ

కొణిజర్ల: రైతులు గుళికల యూరియాకు బదులు నానో యూరియా వాడితే పంటలకు మరింత మేలు జరుగుతుందని ఏఓ డి.బాలాజీ తెలిపారు. మండలంలోని గుబ్బగుర్తిలో బుధవారం నానో యూరియాతో లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ద్రవరూపంలో ఉండే నత్రజని అర లీటర్ బాటిల్ ఎకరం పొలానికి సరిపోతుందని, ఇది 45 కేజీల గుళికల యూరియాతో సమానమని తెలిపారు. ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


తల్లాడ: మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

తల్లాడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడలోని జీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో మండల అధ్యక్షుడు చల్లా నాగులు అధ్యతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందదన్నారు. కార్యక్రమంలో రేఖ సత్యనారాయణయాదవ్, వెంకటరామారావు, కృష్ణారావు, రమేశ్, కిరణ్, శ్రీనివాస్, నరేశ్, గురునాథం, కృష్ణ, వెంకటేశ్వర్లు, రాంబాబు, రవితేజ, నరసింహారావు పాల్గొన్నారు.

సత్తా చాటాలి

చింతకాని: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ మండల ఇన్‌చార్జ్ మందడపు సుబ్బారావు కార్యకర్తలకు సూచించారు. చింతకానిలో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో కొండా గోపి, మద్దినేని వెంకటేశ్వరరావు, గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, చింతల కృష్ణ, ఆలస్యం వీరప్రసాద్, కొరిపల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి, కొండా వెంకన్న, కోట సికిందర్, చెన్నూరి నాగాచారి పాల్గొన్నారు.

కేరళ మాజీ సీఎంకు నివాళి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వైరా: ఆధునిక కేరళకు బాటలు వేసిన పోరాట యోధుడు అచ్యుతానందన్ అని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్‌కు వైరా సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించాక నాయకులు మాట్లాడారు. అలాగే, ఇటీవల మృతి చెందిన సీపీఎం నాయకుడు నంద్రు పద్మారావు స్మారక సభ వైరా బోడెపూడికాలనీలో నిర్వహించగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సుధాకర్, బొంతు రాంబాబు, తాళ్లపల్లి కృష్ణ, చలపతిరావు, మచ్చా మణి, రామారావు, మోహన్‌రావు, సమత, నాగుల్‌పాషా, కృష్ణవేణి, రవి, మల్లికార్జున్, బొంతు సమత, శ్రీనివాసరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

‘బీజేపీది ద్వంద్వ వైఖరి’

కల్లూరు: 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం కల్లూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక వైపు బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెబుతూ మరో వైపు బీసీలకు వ్యతిరేకంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీకి గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి ఇతర రాష్ట్రాల అభిప్రాయం అవసరం లేదని తమిళనాడులో రిజర్వేషన్ సమయంలో కూడా అలా జరగలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆళ్లకుంట నరసింహారావు, బొడ్డు కృష్ణ, వెంకటాచారి, బయ్యారపు నరేంద్ర, ఎనుముల రాము, మండలి సుబ్బారావు, తిప్పారెడ్డి రామనరసింహారావు, సీతారాములు, జగదీశ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం


సత్తుపల్లి టౌన్ : ర్యాలీగా వెళ్తున్న నాయకులు

మధిర: వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ మధిర మండలంలో విజయవంతమైంది. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు గోపీనాథ్, నరేంద్ర, సాయి, గోపి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైరాలో..

వైరా: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది. ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు డి.వెంకటేశ్, మనోజ్, డీవైఎఫ్‌ఐ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ పాషా, ఏఐవైఎఫ్ కార్యదర్శి శ్రావణ్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుధీర్, మౌనిక, సరోజ, శ్రావణి, పర్వీన్, లిఖిత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మర్రి సాయికుమార్, రవి, రోహిత్, జ్యోతి, దీవెన, జశ్వంత్, కీర్తన, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

చింతకానిలో..

చింతకాని: బంద్ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి గద్దం విజయ్, బాలాజీ, దేశబోయిన ఉపేందర్, వేల్పుల నరేశ్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం: బంద్ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉగ్గం సురేశ్, ప్రణీత్, అభినయ్, వెంకట్, గోపి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: బంద్ కార్యక్రమంలో గాజుల శశికిరణ్, నగేశ్, అభిలాష్, అనిల్, రియాజ్, కిశోర్, నాగరాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో

సత్తుపల్లిటౌన్: పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నేతృత్వంలో బుధవారం సత్తుపల్లిలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో వంగూరి వెంకటేశ్, నాగుల్‌మీరా, మణికంఠ, పాషా, శివ, కార్తీక్ పాల్గొన్నారు.

రైతులకు రుణాలు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం సొసైటీకి చెందిన 25 మంది రైతులకు బుధవారం స్థానిక డీసీసీబీలో రూ.35 లక్షల రుణాలను బ్యాంకు మేనేజర్ దివ్య, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి పంపిణీ చేశారు. అయ్యవారిగూడెం సొసైటీలో రైతు పొదిలి సరవయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన పేరిట మజూరైన రూ.50 వేల బీమా నగదును స్థానిక డీసీసీబీ కార్యాలయంలో మేనేజర్ దివ్య, సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు అందజేశారు. కార్యక్రమంలో ఏబీఎం సుధాకర్, సొసైటీల సీఈఓలు వీరారెడ్డి, మోహన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

సమస్యలపై దశలవారీ పోరాటం


బోనకల్: ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


వేంసూరు: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

విద్య, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అర్హత లేని డీఈఓలను వెంటనే తొలిగించాలని, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. జీఓ నంబర్ 25ను సవరించడంతోపాటు 60 మంది విద్యార్థులు దాటితే ముగ్గురు ఉపాధ్యాయుల నిబంధనను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని విజ్ఞప్తిచేశారు. ఆందోళన అనంతరం తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించారు.

–సాక్షి నెట్‌వర్క్